ఈ నాడు చౌకడిపోలు పెట్టామని గవర్నరుగారి ఉపన్యాసంలో ఉన్నది. ఆహార సమస్యను నాము కాస్తైన చౌకడిపోలు దేశంలో ఏర్పడ్డటువంటి పరిస్థితులను పరిష్కరించ జాలవు. ఆంధ్రప్రదేశ్‌లో 3,800 వరకు గ్రామ పంచాయితీలు ఉన్నాయి, ప్రతిగ్రామ పంచాయితీలో ఒక చౌకడిపో చొప్పున పెట్టి అక్కడ ప్రజానీకానికి తిండి గింజలు, ఆహార పదార్థాలు తక్కిన జీవితావసర వస్తువులకు ప్రభుత్వం వ్యాయ సమ్మతమైన ధరలకు నిర్ణయించి, ఆ విధంగా అమ్మేటం చేసేటట్లు ప్రభుత్వం చర్య తీసుకుంటేనే ఈ సమస్య పరిష్కరింప బడుతుంది లేకమరొక విధంగా ప్రభుత్వం ఆలోచిస్తే మాత్రం చాలవిషమ పరిస్థితి ఎదురొక్కవలసి వస్తుం దని నేను ఈ సందర్భంలో చెప్పదలిచాను. రాష్ట్ర మంత్రి బలరామిరెడ్డిగారు, కేంద్రమంత్రి సుబ్రహ్మణ్యంగారు విజ్ఞప్తులపైన విజ్ఞప్తులు చేస్తున్నారు హెచ్చరికల పైని హెచ్చరికలు చేస్తున్నారు. వ్యాపారస్థులు మూడు మాసాలులోగా తమ విధానాలు సవరించకపోతే ఖబడ్దార్; మేము Trading Corporation ఏర్పాటు చేసి స్వాధీనం పరుచుకోబోతున్నాం అని హెచ్చరిక చేసి చాచాపు ఒక నెలరోజులు ఆయింది. ఈ హెచ్చరికల యొక్క ఫలితం హైదరాబాద్‌లో ఏమైనా అమలులోకి వచ్చినదా, ఏమైనాగమనంలోకి తీసుకుంటున్నారా? ఇలాంటి హెచ్చరికలు విజ్ఞప్తులు చేయడం మానివేసి ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు సాధ్యమైనంత త్వరలో తీసుకుంటేనే ఈ సమస్య పరిష్కరింప బడడానికి తోడ్పడుతుందని చెపుతున్నాను. రైతుల చేతికి ధాన్యం రాగానే 25 రూపాయలు ఉంటాయి నేనుకూడ రైతునే ధాన్యం అమ్మేటప్పుడు 25 రూపాయలు ఉంటాయి. ఈ నాడు ఇల్లా 40 రూపా యలు అయివాయి. ఇల్లాకు చాచాపు 14,15 రూపాయలు తేడా ఉంటే బ్రతికే వాడు ఎవడు? బ్రతికేవాడు middle man. పెద్ద భూస్వాములు పెద్ద వ్యాపార వర్గాలు ధాన్యం కొనేసి, తమచేతికి ధాన్యం రాగానే వాటియొక్క ధరలు పెం చేస్తారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం whole sale వర్తకులు అమ్ము తున్నారా అని నేను అడుగుతున్నాను. ఆ విధంగా ఎక్కడా అమ్ముడంలేదు. ఈ నాడు ప్రభుత్వం నిర్ణయించిన ధర ఏమిటి? మార్కెట్‌లో ఏ విధంగా అమ్ముడు పోతోందో, ఆ వివరాలు చెపుతాను. ఒక సంవత్సరం క్రిందవి తీసుకోవడంలేదు మూడు మాసముల క్రిందట ఉన్న ధరలు చెపుతున్నాను. ఫస్ట్‌క్లాస్ సాంబమ్ము ప్రభుత్వం 75 రూపాయలు నిర్ణయించింది, ఎక్కడైనా Hyderabad, Secunderabad పట్టణాలలోనైనా క్వింటల్ 75 రూపాయలకు యిప్పిస్తుందా అని

అడుగుతున్నాను. ఎక్కడా దొరకడంలేదు. Whole sale వ్యాపారులు 84 రూపాయలు అమ్ముతున్నారు Retal salers కి.గ్రా. 90 పైసలు అమ్ముతున్నారు క్వింటాల్ 90 రూపాయలు చొప్పున అమ్ముతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర 75 రూపాయలు; అదేవిధంగా కందిపప్పు తీసుకోండి. మూడుమాసముల క్రిందట 70 రూపాయలు ఉండె. ఈ నాడు 140 రూపాయల వరకు పెంచారు. కూరగాయలు, పాలు పెరుగు నూనె మొదలైన జీవితావసర వస్తువులయొక్క ధరలన్నీ రెండింతలు మూడింతలు పెరిగిపోతూ ఉన్నాయి. ఆ వాస్తవాన్ని గుర్తించి యిప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవడం ఎంతైనా అవసరం అని మరొకసారి చెపుతున్నాను. ఈ కారణాలవల్ల కరువు పరిస్థితులను ఎదుర్కొవడం కొరకు రాష్ట్ర ప్రభుత్వాలు గాని కేంద్ర ప్రభుత్వం గాని తక్షణ చర్యలు, emergency చర్యలుతీసుకోవడం అవసరం. ఈ నాడు ఇలాంటి చర్యలు తీసుకోవ డానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదాలేదా? సుబ్రహ్మణ్యంగారు మద్రాసులో మంత్రి గా ఉన్నప్పుడు వారు ఊటి సెమినార్‌లో పెద్ద ఉపన్యాసం యిచ్చారు. వ్యవ సాయ సంస్కరణలు తక్షణమే అమలులోకి తీసుకురావాలని protected tenant కు సరైన రక్షణ యివ్వాలని, అలాంటి రక్షణలు ఎక్కడా యిప్పుడు యివ్వబడ లేదని, ఎంతవరకైతే భూసంస్కరణలు అమలులో పెట్టమో అంతవరకు ఆహార సమస్య పరిష్కరింప బడదని ఘంటాపథంగా ఊటిసెమినార్‌లో పెద్ద ఉపన్యాసం యిచ్చారు, అది బహిరంగ సభకాదు. A.I.C.C. నియమించిన Planning Sub-Committee ఆ సబ్ కమిటిలో చెప్పారు. అదేవిధంగా ఆహార ధాన్యాల వ్యాపా రాన్ని ప్రభుత్వం చేపడితేనే ఈ సమస్య పరిష్కరింప బడుతుందని 1959లో అంబేద్కర్ ఉపన్యాసం యిచ్చారు. వ్యవసాయ సహకార రంగాలలో వారికి ఎక్కువ credits యిస్తేనే అధికోత్పత్తి గానించగలుగుతాము అని చెప్పియున్నారు. ఈ రోజు సుబ్రహ్మణ్యం గారికి కేంద్ర ప్రభుత్వంలో అంగీకరింపజేసే శక్తి సామర్థ్యాలు వున్నవి, అయితే ఆసెమినార్‌లో వారు చేసిన ఉపన్యాసంలో చెప్పినవిషయాలు ఎంతవరకు అమలులో పెట్టడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందో భవి ష్యత్తులో తేలుతుంది. అయితే యీనాడు ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతుల ద్వారా మాత్రం ఈ సమస్యలను పరిష్కరించ జాలదని చెబుతున్నాను. ఈ నాడు మన ప్రక్కనేవున్న పాకిస్తాన్, బర్మా, ఈజిప్టు, ఇండోనేసియాలూ మొదలైన దేశాలను చూడండి. 1947లో మనకు స్వాతంత్ర్యం వస్తే 1949లో వారికి

వచ్చింది. జనాభానుబట్టి చిన్నప్రాంతాలు అయినప్పటికి, మనము యీనాడు ఎదుర్కొంటున్న సమస్యలను వారేవిధంగా పరిష్కరించ గలిగారో ఒక్కసారి గమనించండి. అలాంటి చర్యలే మన కేంద్ర ప్రభుత్వం తీసుకొనడం చాలా అవసరం. ఈనాడు బర్మానుండి, యితర ప్రాంతాలనుండి అనేకవేల మంది, ఇండియన్స్ వచ్చేస్తున్నారు. అక్కడవుండే వర్తకవ్యాపారాలను బర్మా ప్రభుత్వం స్వాధీన పరచుకున్నది. కట్టుగుడ్డలతో భారతీయులు వచ్చేస్తున్నారు. ఇలాంటి చర్యలు మన ప్రభుత్వంకూడా ఎందుకు తీసుకోకూడదు? ఆగట్స్ మనకేంద్ర ప్రభుత్వానికేదా? అనినేను అడుగుతున్నాను. సిలన్‌లో ప్రభుత్వం బ్యాంకులు స్వాధీనపరచుకున్నది. సిలన్‌లోగాని, బర్మాలోగాని వారు తీసుకున్న చర్యలు మన ప్రభుత్వం ఎందుకు తీసుకోలేక పోతున్నది. పోనీ, కమ్యూనిస్టు పార్టీవున్న దేశాలుకాకపోవచ్చు, యితర దేశాలు ఎలాంటి మార్గాలు అవలంబిస్తున్నాయో గమనించి, అటువంటి చర్యలను యిక్కడకూడా తీసుకొనడం ఎంతేని అవసరం. వీ అమేరికా వైపో, చైనా పో, సోవియట్ వైపో, చూడకుండా, కనీసం బర్మా, ఈజిప్టు, ఇండోనీషియా వంటి దేశాలలో తీసుకున్న చర్యలనైనా యిక్కడ తీసుకుంటే నాలుగుకాలాలపాటు మీకు పరిపాలనచేసే హక్కు, అవకాశం వుంటాయని నేను మరొకసారి హెచ్చరిక కాని, సలహా రూపంలోగాని చెబుతున్నాను. ఈ తక్షణ కర్తవ్యాన్ని వెంటనే చేపట్ట వలసిందిగా నేను కోరుతున్నాను. ఇవియీ కాకుండా నేను చెబుతున్న విషయాలుకావు. సుబ్రహ్మణ్యంగారే అన్నట్లుగా భూసంస్కరణల చట్టాన్ని అమలు జరపండి, హైదరాబాదులో అనాడు బూర్గుల రామకృష్ణారావుగారి ప్రభుత్వం వున్నప్పుడు భారతదేశంలో ఎక్కడా చెయ్యని రెవెన్యూ యాక్టుచేశారు, దీనివలన వెట్టిచాకిరీకి, కౌలుదార్లకు కొన్ని హక్కులు దొరికాయి. ఆ తరువాత ఆ హక్కులు మంట గలిసిపోయి, రహితకాలు దార్లచేతిలో భూములు లేకుండా పోయాయి. ఆంధ్ర ప్రభుత్వంవచ్చిన తరువాత తెలంగాణా, ఆంధ్రప్రాంతాలకు సంబంధించి క్రోడీకరించిన చట్టం తీసుకువస్తామని గత రెండు సంవత్సరాలుగా చెబుతున్నారు. జాయింట్ సెలెక్టు కమిటీలోవున్నది. లేదు మనుషులుండుకు కాబోతున్నది. అయితే వేల ఎకరాలున్న వారిదండి ఒక్క సెంటు భూమిలేనివారికి యిచ్చారా? చల్లపల్లిరాజా గారి లాంటివారు వున్నారు. ఈ చట్టం అయిన తర్వాతనైనా అలాంటివారి నుండి భూమి తీసుకుని వేదవారికి యిస్తారా? అని అడుగుతున్నాను. అనేకమంది

వేల ఎకరాలుగలవారు కాంగ్రెసులోను, యితరత్రాను న్నారు. ఇలాంటి బూట కపు చట్టాలు తీసుకువచ్చి భూసంస్కరణలు తీసుకువచ్చి మేము ప్రజాస్వామ్యాన్ని ఉద్ధరిస్తాం అని పగటికలలు కంటున్నారు. వాస్తవంగా, భూసంస్కరణలను అమలు జరపవలసిందిగా నేను చెబుతున్నాను. అదేవిధంగా యినాడు కొన్ని లక్షల ఎకరాలు బోరంబోకు, బంచరాయి భూములున్నాయి. భూమిలేని వారు నేద్యం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం యివ్వలేదు. అప్పటి హైదరాబాదు ప్రభుత్వము యివ్వలేదు. నైజాం ప్రభుత్వంతో పిరోచితంగా పోరాడుతున్నప్పుడు తెలంగాణాలోని రైతులు వాటిని స్వాధీనపరుచుకున్నారు. ఎన్నో ఏళ్లుగా చేసుకుం టున్న అటువంటివారిని బేదఖలు చేయడానికి యీప్రభుత్వం ప్రయత్నంచేస్తున్నది. ఇలాంటి waste landలో నేద్యంచేస్తూ ఆహార సమస్యను పరిష్కరించడం, పళువు లకు మేత సంపాదించడమేగాక ప్రతిసంవత్సరం వారు శిస్తులు కడుతున్నారు. అధికోత్పత్తికి ఎంతగానో సహాయపడుతున్న వీరందరికి ప్రభుత్వం వెంటనే పట్టాలు యివ్వవలసిందిగాకోరుతున్నాను. అలాగే బ్యాంకులనుజాతీయం చేయవలసివున్నది, ఈ నాడు 60,70 కోట్లరూపాయలు కావాలి. డబ్బులేక ప్రభుత్వంవెనకాముందూ అవుతున్నది. ఈనాడు బ్యాంకులు వున్నవి. కాళాలు, బిర్లాలు దాల్మియాలు యీ నెహ్రూప్రభుత్వాన్నిగాని శాస్త్రిప్రభుత్వానికిగాని అడిసున్నారు. వాటిని జాతీయం చేస్తే 1500 కోట్లకుపైగా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది, ఆడబ్బుతో ప్రభుత్వం ఎన్నోరంగాలలో అభివృద్ధినిసాధించవచ్చు. కాని ఎందుపల్ల జాతీయంచేయడంలేదు. ప్రభుత్వంపై వారి influence వుండడం వల్ల చేయడంలేదు. అందువల్ల ప్రభుత్వం తన ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి. సోషలిస్టు పాట్రన్ ఆఫ్ సొసైటీ ఆశయాన్ని నెరవేర్చ దలచుకుంటే, బర్మా, సిలన్, ఇండొనీషియావంటి దేశాలలో వారు అవలంబిస్తున్న మార్గాలను యిక్కడకూడా అవలంబించాలి అందుకు ప్రభు త్వం వెంటనే పూనుకోవాలి. అలాగే, యీనాడు ప్రభుత్వరైతులకు ఎరువుల కొరకు తక్కావీలు, సబ్సిడీలుగా సమితులు, పరిషత్తులద్వారా యిస్తున్న డబ్బు కోట్లకొలది దుర్వినియోగం అవుతున్నది. సముద్రంలో నీళ్లుపోస్తున్నట్లుగా పోర బోస్తున్నారని చెబుతున్నాను. ఎక్కడ బావులుత్రవ్వి dry Landను wet land గా మార్చడానికి ప్రయత్నించారో తెలుసుకుంటే యీడబ్బు ఎలా వ్యయమవు తున్నది తెలిసిపోతుంది. ఆర్థమైనవారికి యిది దొరకడంలేదు. వాటన్నింటినీ గమనించి తగుచర్యలు తీసుకోవలసి వున్నది. కరువుకాటకాలు వచ్చే ప్రాంతా

లలో తక్షణ చర్యలు తీసుకోవడం అవసరం. నెహ్రూగారు అప్పటికి యింకా అధికారంలోకి రాలేదు. బెంగాల్ లో కరువు వచ్చింది. అప్పుడాయన అన్నారు. నేను అధికారంలోకి వస్తే యీ బ్లాక్ మార్కెటీర్స్‌ను ఉరితీస్తామన్నారు. ఈ 16 సంవత్సరాలలో ఎంతమందిని ఉరితీశారు? అసలు ఎంతమంది బ్లాక్ మార్కెటీర్స్‌ను పట్టుకున్నారు? అని అడుగుతున్నాను. ఆ విధంగా మీరు చేయకపోయినా ప్రజలు మీచేత చేయించే పరిస్థితులు వస్తాయని మనవి జేస్తున్నాను. భూసంస్కరణలు అమలు జరపడం, ఆహారధాన్యాల వ్యాపారాన్ని ప్రభుత్వం చేపట్టడం, యీ కోర్కెలనునేను కోరుతున్నాను. ఇవినాకోర్కెలు మాత్రమేకావు. సుబ్రహ్మణ్యంగారు ఊటీసెమినార్‌లో చెప్పిన విషయాలు 3 లక్షల 3 వేల పంచాయితీ కమిటీలు వున్నవి అన్నిచోట్ల చౌకడిపోలు ఏర్పాటు చేయడం అవసరం. మా గ్రామం నల్గొండ జిల్లాలో చాలా పెద్దగ్రామం. అక్కడ చాదాపు వందమోటార్లు. 70 కుంటలు, 20 30 స్పింగ్ ఛానెల్స్ వున్నవి. కాని, అంతగ్రామంలో రెండు బస్తాల ధాన్యం నాకు కావలసివస్తే దొరకలేదు. మూడు రోజుల క్రిందటి సంగతియిది. కుర్లపాకలో రెండు బస్తాల ధాన్యం దొరకలేదంటే దేశంలో పరిస్థితులు ఎలావున్నయో గమనించ వలసిందిగా కోరుతున్నాను. మంత్రులు అక్కడక్కడ చూస్తుంటారు కాబట్టి పట్టణాలలో మాత్రం యీ డిపోలు పెడితే సరిపోతుందనుకో కూడదు.

200 షాప్స్ సరిపోవు. 2 వేల జనాభావున్న చోట ఒక చౌక డిపో పెట్టి జొన్నలు, సజ్జలు, బియ్యం, గోధుమలు, పంచదార నూనే, తిండిపదార్థాలు—నిత్యజీవితావసర వస్తువులు—అమ్మితేనే యీ ఆహారసమస్య సంక్షోభంనుంచి దూరం పోగలుగుతాము. ప్రతిగ్రామానికి చౌకడిపో కావాలని మేముకోరితే అది గొంతెమ్మకోరిక అవుతుంది. కాని, పంచాయతి కమిటీవున్న ప్రతిగ్రామంలోను యీ షాపులు పెట్టడం చాల అవసరం. ఇందుగురించి ప్రభుత్వం తక్షణచర్య తీసుకోవడం అవసరం. బ్లాకుమార్కెటు చేసేవారిని పట్టించినవారికి బహుమానాలిస్తామని ప్రకటించాలి. పట్టిన అధికారికి బహుమతి అనండి, బస్తాకు ఒక రూపాయిస్తేచాలు. అప్పుడు బియ్యం 75 రు.లు కాకపోతే 78 రు లకు అమ్మినా ఫరవాలేదు. ఈ విధంగా చేస్తే ఎంతధాన్యమో బయటకు వస్తుంది, ఇప్పుడు ధాన్యం లేకకాదు. ఇది కృత్రిమ కరువు. దేవుడు సృష్టించిన కరువు కాదు, మానవుడు—పెద్ద పెద్ద వ్యాపారులు, భూస్వాములు, బ్యాంకు యజమానులు

సృష్టించిన కరువు కనుక దీనిని దూరం చేయడానికి వీలుంది, ప్రభుత్వం అధికారులకు, ప్రజలకు ప్రోత్సాహమిచ్చి నట్లయితే దాచిపెట్టబడిన ధాన్యం బయటకు వస్తుంది. ఇలాంటివారిమీద ఎమర్జన్సీ ఎందుకు పెట్టరు? కేసులు పెట్టి శిక్షలు ఎందుకు వేయరు? సంఘవిద్రోహులను అరికట్టడం చాల అవసరం. ఆహారసమస్య అందరికి సంబంధించిన సమస్య కనుక ప్రభుత్వం అన్ని పార్టీలవారి సహకారంతో కృషిచేస్తేనే యిది పరిష్కారం అవుతుంది. కాంగ్రెసు కార్యకర్తలతోనే యీ సమస్య పరిష్కారం చేద్దామనుకుంటే అది సంకుచిత ధోరణి అవుతుంది. విశాల హృదయంతో, విశాలదృష్టితో ఆల్ పార్టీస్ కన్వెన్షన్ చేసి, ప్రతి పట్టణంలోను అన్ని పార్టీలకు సంబంధించిన కమిటీలు పెట్టి, విజిలెన్స్ కమిటీలు పెట్టి చేస్తేనే పరిష్కరించగలుగుతామని చెబుతూ, ప్రభుత్వం తీవ్రమైనచర్యలు తీసుకోవడం, భూ సంస్కరణలు, బంచరాయి, పోరంబోకు భూములకు పట్టాలు చేయడం, ఆహారవ్యాపారం ప్రభుత్వం చేపట్టడం, బ్యాంకులను జాతీయం చేయడం వంటివి చేయాలని చెబుతున్నాను ఇండోనీషియా బర్మాదేశాలు అనుసరిస్తున్న అభివృద్ధి కర మార్గాలవలంబిస్తేనే యీ ప్రభుత్వానికి ముక్తి వుంటుంది లేకుంటే ప్రజల కోపానికి రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు గురికావలసివుంటుంది. ఈ అవకాశం యిచ్చి నందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలర్పిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:—అధ్యక్షా, నేను యీ రిజల్యూషనును బలపరుస్తున్నాను

(Mr. Speaker in the Chair)

ఇదేమీ అకస్మాత్తుగా వచ్చిన తీర్మానంకాదు. ఇంటిలోని విషయాలు నిత్యం మనం చూస్తూ, అనుభవిస్తున్నాము. ప్రభుత్వం యీ తీర్మానాన్ని అంగీకరించడంలోకూడా ఏలాంటి అభ్యంతరం వుండకూడదు. ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలుకూడ అర్థం చేసుకున్నట్లు యాజిటేట్ అవుతున్నట్లు ఏదోరకంగా పరిష్కారమార్గం కనుగొనాలని ప్రయత్నంచేస్తున్నట్లు కనబడుతోంది. ఇది ప్రభుత్వానికి అతీతమైన రిజల్యూషను కాదు, ప్రభుత్వం అంగీకరించివలసి కనుక అభ్యంతరం వుండకూడదు. ఆహార సమస్య గత 3-4 సంవత్సరాలకాలం నుంచి పోల్చి చూచుకుంటే యీ సంవత్సరం చాలతీవ్రంగా పరిణమించింది. తీవ్ర సమస్యగా పరిణమించినదనేది ప్రతివక్తంచాతు చెప్పడమేకాకుండా ప్రభుత్వంవైపు

నుంచి కూడ మంత్రులు, ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, ప్రధానమంత్రిగారు కూడ యీవిషయంమీద అనేక సందర్భాలలో మాట్లాడుతున్నారు. ధరలను అదుపులో పెట్టకపోతే పరిస్థితి మరింత తీవ్రమవుతుంది. ఈ పరిణామాలవల్ల దేశంలో చెడుఫలితాలు వస్తాయని అంగీకరించారు. ఈ మధ్యనే కేంద్రంలో ముఖ్య మంత్రుల సమావేశం, ఆహార మంత్రుల సమావేశం చేశారు. ఆ సమావేశాలు జరుగుతున్నప్పుడు మొత్తం దేశంలోని ప్రజలందరూ కూడ యీ సమస్యను రివల్యూషనరీ పద్ధతిలో పరిష్కారం చేస్తారు, అదుపులో పెడతారు అని ఆశించారు. ఆ సమావేశాలలో వారు తీసుకున్న నిర్ణయాలపట్ల కొన్నివర్గాలు హర్షం వెలిబుచ్చాయి. కాని, చాల ఎక్కువ వర్గాలు వ్యతిరేకించాయి. బిగ్ బిజినెస్‌మన్, బిగ్ ట్రేడర్సు—అంతా హర్షించారు. చిన్న ట్రేడర్స్, పండించుకునే రైతులు విినిమయదారులు వ్యతిరేకించారు. పత్రికలు, ఎడిటోరియల్సు వల్ల ప్రజాభిప్రాయం తెలుస్తోంది. ఈ సమస్యమీద ముఖ్యమంత్రుల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు బిగ్ ట్రేడర్సుకే ఉపయోగపడతాయని కూడ చాలమంది చెప్పడం జరుగుతోంది. అదివాస్తవం. ఆంధ్రప్రదేశ్‌లో హార్వెస్ట్‌టైములోపంటలధరలు సమిటోచూస్తే క్వింటలు 82 రు.లు వుండేది యిప్పుడు 44 రు.లు వుంటోంది. పాలకుక్కళ్లు, కోయంబత్తూరులు, కృష్ణకాటుకులు 44 రు:లు వుంటున్నవి. ఈ ధర ఎవరికి కిట్టుబాటు అవుతోంది అనేది ఆలోచించవలసి వుంటుంది పండించే రైతుకు గిట్టుబాటు అవుతోందా అంటే కావడంలేదు. ట్రేడర్స్ అంతా ధాన్యంకొని హోర్డ్ చేయడం జరిగింది. రెస్ట్రిక్షన్స్ లేకపోవడంవల్ల ప్రొక్యూర్‌మెంటు పాలసీ వుంది, 40 వర్సంటు తక్కువ ధరకు తప్పనిసరిగా ప్రభుత్వానికి యివ్వాలనే నిర్ణయం వుండడంవల్ల మార్కెటులో ధరలు క్రిందకు తెస్తూ వుండడంవల్ల కొంత వరకు పరిష్కారం కావడానికి అవకాశం వుండె, ఇప్పుడు రెస్ట్రిక్షన్సు తీసేశారు. హోర్డుచేసిన ధాన్యమంతా కేరళకో, మదరాసుకోపంపించడం జరుగుతోంది. దాని వలన ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయి. నిన్నటి పత్రికలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు—

"Andhra Pradesh has a surplus of 6 lakh tons of rice every year. Yet the consumer does not get it cheap nor as much as he needs". అని యున్నది.

"The millers and larger producers have held back stocks as they feel that the prices fixed by the Government are unattractive. The ruling prices are higher by Rs. 10 to 15 per quintal when the fixation was made. The situation became so acute that the Government was compelled to open 250 fair price shops in June to sell only coarse rice" అని ఒకటిచ్చారు

"Prices of most of the cereals in the State registered all-time high in June. Paddy per quintal was Rs. 44.72 in June this year against Rs. 41.42 last year. Similarly, wheat was sold at Rs 60.67 against Rs. 49.65 and jawar at Rs. 53.11 against Rs. 37.79."

ఈ రకంగా ధరలు విపరీతంగా పెరిగాయి అన్న విషయం గమనించాలి, మహారాష్ట్ర మొదలైన రాష్ట్రంలో wheat ధరలు 100%కూడా పెరిగినట్లు తెలుస్తోంది, ఆంధ్ర విషయంలో ఏమి చెప్పారంటే—

"The millers and big producers have held back the grains because of attractive prices and compulsory levy fixed by the Government. The ruling prices were higher by Rs. 10 to 15 per quintal. Coarse rice was very scarce and the poor were compelled to buy superior varieties. Because of this shortage, the Government opened overnight in June nearly 150 fair price shops. The Government also made arrangemenss to sell fine varieties of rice at rates ranging from Rs. 60 to Rs. 70 pice per kilo in 250 retail fair price shops which have been recommended by the Retail Grain and Kirana Dealers Federation".

Fine varieties మాత్రమే అమ్మకానికి ఉన్నట్లు మిగతా రకాలు బియ్యం దొరకడం లేదని అన్నారు, Fine varity కొనేవారు ఎంతమంది అనే విషయం ఆలోచించాలి, మిడిల్ క్లాసు, లోయర్ మిడిల్ క్లాసు, మొత్తం గవర్నమెంటు ఉద్యోగులు మధ్యరకం బియ్యం ఎక్కువగా వాడతారు, అందరూ fine varities వింటారనుకుని వాటినే అమ్మడానికి అవకాశం ఉందని వాటిని 75 నయాపైసలు కిలో

re : the steps to be taken to ensure the snpply of articles of daily usage such as rice, jawar, sugar etc. to the Public at fair prices by taking over the trade in these Commodities

గ్రామము అమ్మడానికి అవకాశం కల్పించడం అంటే అర్థం ఏమటో చూడాలి, ఈ సమస్య తీవ్రతను వెలిబుచ్చి నప్పటికి కూడా ప్రభుత్వం దానిని పరిష్కారంచేసే పరిస్థితిలో లేదనే నిర్ణయానికి రావలసి ఉంటుంది, ఈ సమస్య రాష్ట్రప్రభుత్వానికి మాత్రమే సంబంధించినది కాదు. కేంద్ర ప్రభుత్వానికికూడా సంబంధించి ఉన్నది. ఆహార సమస్యపై ప్రభుత్వ పాలసీ ఏమిటి అని ప్రశ్నించగా మంత్రిగారు 9వ తారీఖునాడు స్టేటుమెంటు చేస్తాము అన్నారు. ఈ మధ్య సివిల్ సప్లయిస్ కమిషనర్ల సమావేశంలో నిర్ణయాలు జరుగుతాయని అన్నారు. ఆహార మంత్రిగారు ఇక్కడకు వచ్చినప్పుడు వచ్చే harvest వరకు ఆహారధాన్యాల ధరలు పర్వాటు చేయడం జరుగుతుంది " న్నారు. మనం కొద్దిగా ఆలోచించాలి, ఇంతవరకు mon-soon రాలేదు ఇంటలు, చెరువులు నిండలేదు, పునాసపైరులు అన్ని జిల్లాలలో వేయడం జరుగలేదు. ఇటువంటి పరిస్థితులలో అహార సమస్య ప్రాధాన్యత ఎంత పెరుగు తుందన్న విషయం అర్థం చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిలువలున్నాయాఅంటే మావద్ద నిలువలులేవు, కేంద్ర ప్రభుత్వంవద్ద ఉన్నాయిఅన్నారు ఇతర రాష్ట్రాల పరిస్థితి చూస్తే రాజాస్థాన్‌లో కరువు ఉన్నది, బెంగాలులో కరువు పరిస్థితులున్నాయి. ఆయా ప్రాంతాలకు ధాన్యం రవాణాచేసే పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం stocks మనకు ఎట్లా ఉపయోగిస్తాయో తెలియదు. నిలువలు ఈ ప్రభుత్వంవద్దలేవు. Hoarders వద్ద ఉన్నాయి. వారికి clearance యిచ్చారు. ఇతర రాష్ట్రాలకు పంపుకోవచ్చునని చెప్పారు. వర్షాలు పడి పంటలు వచ్చేవరకు ఈ ఆరునెలల కాలంలో పట్టణ ప్రాంతాలలోని Working class, middle class and lower middle classను గ్రామీణ ప్రాంతంలోని working classను చిన్న రైతాంగాన్ని పరకంగా ఈ సమస్యనుంచి పరిష్కారం చేస్తారనేది ఆలోచించాలి. 250 fair price shops open చేసాము; ఇంకా అదనంగా 200 పెంచుతున్నామని అనవచ్చును. ఇందులో ఎన్ని లోపాలున్నాయి, ఈ fair price shops పరిగా పనిచేస్తున్నాయా అనేది ఆలోచిస్తే కేవలం ఇవి black market centres గా తయారైనట్లు తెలుస్తుంది. ఒకటి రెండు bags మాత్రమే అమ్మి మిగతావి traders కే అమ్ముతున్నారు. అదే బియ్యం తిరిగి రు. 70 లు క్వింటాలుచొప్పున అమ్మడం జరుగుతోంది, fair price shops open చేసినప్పటికి కట్టు దిట్టంగా నడిపే administration లేనపుడు ఎన్ని shops పెట్టినా సక్రమంగా జరుగవు. రైతులకు కార్మికులకు చౌక ధరలకు దొరకవు. కాని పర్యవసానం big traders

లాభాలకే గురికావలసి ఉంటుంది. ఇదిచాలా తీవ్రమైన సమస్య, దానిని పరిష్కారం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కాని రాష్ట్ర ప్రభుత్వం కాని తీసుకున్న చర్యలు ఏమిటి? ఈ season వరకు పరిస్థితి ఎట్లాఉన్నా శాశ్వత పరిష్కారమార్గం ఏమిటి? భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభలో ఒక తీర్మానం చేసారు. దీని ప్రకారం ప్రభుత మే ఆహార ధాన్యాల వ్యాపారం నడపాలని అన్నారు, దానిని అమలు చేయ బోయేసరికి ఏ రాష్ట్రమూ సిద్ధంగాలేదు, ఈనాటి పరిస్థితులలో తీసుకోడానికి మేము సిద్ధంగాలేము అన్నారు, Paddy కొని store చేసుకోడానికి big business కు ఉన్న అవకాశాలు, bank facilities వ్యాపారానికి ఎక్కడఉన్నాయి? వ్యాపారం గం ఏకొంచెం store చేసుకున్నా వ్యవసాయ ఖర్చులు చూసుకుంటే అమ్మకోక తప్పదు. Big business చేతులలోని అధికారం లాక్కుని bank facilities వారికి కలుగకుండా చేసి ఆహారధాన్యాల వ్యాపారాన్ని స్వాధీనం చేసుకుని చేతులలో పెట్టుకుంటేనే ఈ సమస్య పరిష్కారం కావడానికి వీలుంటుంది. ఈ సమస్య పరిష్కారం కావాలంటే అమెరికానుంచి P.L. 480 క్రింద ఆహారధాన్యాలు దిగుమతి చేసుకున్నంత మాత్రం చేత పరిష్కారంకాదు. ఆహారం పంటను increase చేసుకోవాలి, అందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలుఏమిటి అని ఆలోచిస్తే నిజంగా ఏమీలేవని చెప్పవచ్చును. On the other hand it is going reverse, ఈ మధ్య నేప్లానింగ్ కమిషన్‌వారు Land reforms గురించి ఒక సబ్ కమిటీవేసి ఎంత వరకు అమలు జరిగాయనేది ఆలోచించివారు, వారుఅన్ని రాష్ట్రాలలోనుకూడా ఇప్పటివరకు 60% land reforms కాలేదనిఅన్నారు. దాని కొక సబ్ కమిటీవేసారు. ఈ reforms చాలా త్వరితంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు నొక్కిచెప్పడం గురించి ప్లానింగ్ కమిషన్‌వారు తీసుకున్న నిర్ణయం గురించి పత్రికలలో చూస్తున్నాము, రెండవ నిర్ణయం—పంచాయతీ కమిటీలు, సమితులు వంటివాటిని బలవంతం చేయాలని, credit societies strengthen చేసి వాటి ద్వారానే ఎరువులు రైతులకు అందించే ఏర్పాట్లు చేయాలని తీసుకున్న నిర్ణయాలు సక్రమంగా జరుగకుండా కాగితాలమీదనే ఉండి పోతున్నాయని వారు చెప్పడం జరిగింది. అక్కడ ప్లానింగ్‌కమిషన్ ఎవరిది: ఇక్కడరాష్ట్రప్రభుత్వాలు ఎవరివి? అది ఇవికూడా కాంగ్రెసుపార్టీ చేతులలో ఉన్నవే, అక్కడ ఇక్కడ కూడా కాంగ్రెసువారే కూర్చున్నారు, దానిమూలం ఎక్కడ, కీటుకు ఎక్కడఅని ఆలోచిస్తే వారు అసలు తలచుకున్నారా, లేదా అనే అనుమానానికి అవకాశం వస్తుంది, రాజు తలచుకుంటే

వీడికాదు? కాంగ్రెసు ప్రభుత్వం sincereగా ఆలోచించి చేయాలనుకుంటే ప్లానింగ్ కమిషన్ నేడు ఈ నిర్ణయానికి రావలసిన అవసరం ఏమిటి? adverse rewards ఎందుకు pass చేయాలి? గత రెండు సంవత్సరాలుగా సెలస్బీబిల్లు ఎందుకు pendingగా ఉండాలి, Land reforms సమస్యఇట్లా ఉండగా, బంజరు భూముల సమస్య పరిష్కరించడానికి కూడా వ్యతిరేకించారు, ఈ సమస్యను పరిష్కరించి భూములులేని రైతాంగానికి భూములు కల్పించండి, credit సౌకర్యాలు ఇతర సౌకర్యాలు కల్పించండి, అప్పుడే ఆహారధాన్యాల ఉత్పత్తి పెరుగుతుంది. ఆహార ధాన్యాలవ్యాపారాన్ని ప్రభుత్వమే నడపరాదా అప్పుడే ఆహారసమస్య పరిష్కారం అవుతుంది. అంతేకాని తాత్కాలికంగా కొద్దిమందిమంత్రులు కూర్చుని నిర్ణయాలు చేసినంత మాత్రం చేత పరిష్కారంకాదు. ఫలితాలు విరుద్ధంగా వస్తాయని మాత్రం మనవి చేస్తున్నాను. Sugar అనేది చాలా necessity of life. ఒకబస్తా రు. 70 లు నుంచి వందవరకు బ్లాకుమార్కెట్టులో అమ్ముతున్నారు, జరగడం లేదంటారా? జరుగుతున్న విషయాలకు ప్రభుత్వం ఎంతమందిని శిక్షించారు? వరంగల్లు జిల్లాలో మే నెల కోటా ఎవరికీ ఇవ్వలేదు. కలెక్టరుగారికి చెప్పాము పిటిషన్ ఇచ్చాము మే నెల కోటా బజారులో అమ్మకం అయినది కాని retail shopkeepersకు ఇవ్వడం జరుగలేదు. జూన్ నెల కోటానుంచి మే నెలకోటాయిచ్చారు. ఇప్పుడు జూన్ నెల కోటా ఏమైనదని ప్రశ్నించవలసి వస్తుంది? ప్రభుత్వోద్యోగులు, బ్లాక్ మార్కెటు వర్తకులు కలిసినపుడు Sugar ఎట్లాదొరుకుతుందనేది ఆలోచించాలి. Fair price shops నడిపే వారికి ప్రభుత్వోద్యోగులకు కూడా ములాఖత్ ఉంది, వారి అనుమతి లేనిది, వారికితెలియనిది ఏమీ జరగడంలేదు. కట్టు దిట్టమైన నిర్ణయాలు తీసుకుని ఎవరిపై బాధ్యత పెట్టాలో ఆ కలెక్టుకర్ డిప్యూటీ కలెక్టరు మొదలైన ఉద్యోగులపై చర్య తీసుకోకపోతే ప్రయోజనం ఏమిటి? మంత్రిగారు ఇప్పుడే వచ్చారు కాబట్టి మరల చెబుతున్నాను. వరంగల్లులో మే నెల sugar కోటా ఇవ్వలేదు. ఎక్కడకు పోయింది? గవర్నరు ప్రసంగంపై చర్చలోకూడా నేనుచెప్పాను. అపుడు ముఖ్యమంత్రి గారు పట్టించుకోలేదు. కాని అది విచారణ చేయిస్తారా అని అడుగుతున్నాను. P. A. to the Collector దగ్గర పిటీషను యిచ్చాను. మే నెల కోటా ఎందుకు disburse చేయలేదని దాని పైన వారు యిచ్చిన నిర్ణయం ఏమిటంటే జూన్ నెల కోటానుండి యివ్వవలసిన దని వ్రాయడం జరిగింది. అయితే రెండు రోజులలో రిటేలర్సుకి పర్మిట్లు యిస్తారు.

Permits will be distributed through Tahsils, Those permit holders or retail shop-keepers will be situated somewhere at a distance of 10 to 25 miles. అంత దూరంలో ఉంటారు. అది చేరేవరకు చాల అలస్యం అవుతుంది. రెండు రోజులలో తీసుకోలేదని స్టాకు ఎక్కడ మాయం అవుతుంది? అక్కడనేకాదు. మన హైదరాబాదు సిటీలోకూడా ఆదే స్థితి ఉంది, చూస్తున్నాం. Sugar దొరకడంలేదు. Fair price shops లో దొరకడంలేదని పత్రికలలో చూస్తున్నాం. జోగిపేటలోకూడా ఆహారధాన్యాలకు అవస్థ అవుతుందని పత్రికలో వచ్చింది అందుకోసం ప్రభుత్వయంత్రాంగాన్ని కట్టుదిట్టంచేసి నిఘా పెట్టి సరియైన distribution చేయకపోతే వ్యతిరేకత పెరుగుతుంది ఆదోచించండి- మేము కూడా అంటున్నాం జూన్‌లో కూడా యివ్వలేదని వార్త వచ్చింది. రెండు నెలలనుంచి Fair price shops లో rice కూడా లేదని మెంబర్సు చెబుతున్నారు. అందుకొరకు కేవలం ప్రభుత్వోద్యోగులమీద ఆధారపడితే లాభంలేదు. తాలూకా లెవెలులో డిస్ట్రిక్టు లెవెలులో all parties committees వేయండి. డిస్ట్రిబ్యూషను యొక్క నిఘా దాని బాధ్యత అప్పగించండి. కనీసం వారి పర్యవేక్షణక్రింద ఉండే టట్లు జాగ్రత్తగా చూడండి. విజిలెన్సు కమిటీ వేదుతున్నాం అని నందాగారు రోజుకి గంటసేపు లంచగొండితనం నిరోధనకోసం కూర్చుంటున్నారు. అనేం రోజూ కుప్పలు కుప్పలు జరిగిపోతున్నాయి. దాని గురించి ఆలోచించేవారు ఎవరు? ఆహారధాన్యాల సమస్య గురించి కట్టుదిట్టాలు విజయవంతంగా నడప లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని మనవి చేస్తున్నాను. కోఆపరేటివ్ సొసైటీద్వారా గేసునూనే daily usage కి అవసరమైనవి కోఆపరేటివు సొసైటీ ద్వారా అమ్ముతున్నాం అన్నారు. ఏ కోఆపరేటివు సొసైటీ ద్వారా అమ్ముస్తున్నారో చెప్పండి. ప్రతిరోజు question hour లో వింటున్నాం. ప్రతి స్టోరులో కొన్నివేల రూపాయలు తినేశారు, misappropriation cases ఉన్నాయి. వరంగల్లు స్టోర్సు గురించి ఏమిటి! Consumer Cooperative Society గురించి ఏమిటి? ప్రశ్నల సందర్భంలో చెప్పారు. అక్కడ misappropriation జరిగిందని చెప్పారు. అక్కడకూడా సూపర్ విజను లేక ఆఫీసర్సు మింగిల్ అయి జరుగుతున్నప్పుడు అఖిలపక్ష కమిటీ ఉండాలి. కాస్తో కూస్తో సూపర్ వైజు చేసే అవకాశాలు కల్పిస్తే కాస్తోకూస్తో ఇది తగ్గడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడైనా ఆలోచించాలి. ఇది చాలా ముఖ్యమైన సమస్య. నిత్యం

re : the steps to be taken to ensure the supply of articls of daily usage such as ric,e jawar, sugar etc. to the Public at fair prices by taking over the trade in these Commodities.

ఒక సమస్యమీద వేయి కండ్లతో కాపాడుకుంటే తప్ప పరిష్కారంకాదు. ఇప్పటి వరకు వర్షాలు రాలేదు. పంటలుపండే పరిస్థితి లేదు. పునాసలు కూడా మాడిపోతున్నాయి. గ్రామగ్రామాన Fair price shops ను తెరవండి. ఎందుకంటే వారే ఒప్పుకుంటున్నారు. పెద్దపెద్ద హోల్డర్సు మార్కెట్టులోకి ధాన్యాన్ని రానీయడంలేదు అని. అయితే ఎవరేమి చేస్తారు? గ్రామాలలో తమ యిష్టం వచ్చిన ధరలకు అమ్ముతారు. ఆ ధరకు కొనే స్తోమతు రైతాంగం దగ్గర ఉందా లేదా అని ఆలోచించవలసి వస్తుంది. 75% రైతుదగ్గర లేదు. గ్రామాలలో ఒక రిద్దరి దగ్గర స్టాకు ఉంటే ఏ రకంగా విపరీతమైన ధరలకు అమ్ముతున్నారో మనకు తెలియదు. దానికి control ఎక్కడ? తాలూకా హెడ్ క్వార్టర్సులో గ్రామాలలో చౌకడిపోలు ఏర్పాటుచేసిన వెనువెంటనే కనీస చర్యలు తీసుకోకపోతే చాల విపరీతమైన పరిణామాలుంటాయని మనవి చేస్తున్నాను. ఈ తీర్మానాన్ని తప్పని సరిగా అంగీకరించాలి. వాగ్దానంచేసి ఈ రకంగా మేము కోరిన కోరికలననుసరించి చర్యలు తీసుకుంటారని చెప్పిన సూచనలు అంగీకరిస్తామని చెప్పాలి. ఈ తీర్మానాన్ని ఒప్పుకోవాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

Sri D. Seetharamayya:— I beg to move. "In the non-official resolution (No. I) moved by Sri A.RamachandraReddy, for the words 'vegetables, milk, etc.' substitute the words 'ragi, etc. and other necessities of life like clothing etc.'"

Mr. Speaker:— Amendment moved.

శ్రీ డి. సీతారామయ్య :—అధ్యక్షా, మనది వ్యవసాయరాష్ట్రం. ఈ రాష్ట్రానికి ధాన్యరాశి అని పేరు వచ్చింది, కాని ఇక్కడ ధాన్యం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా జనసామాన్యం ఉపయోగిస్తున్న జొన్నలు, సజ్జలు, నూకలు, రాగి వాటి ధరలు చాల విపరీతంగా పెరిగిపోతున్నాయి. కరువుప్రాంతాలైన రాయలసీమలో పెరిగిపోవడంవల్ల జనసామాన్యంయొక్క జీవితం దుర్భరమైపోతున్నది. అందువల్ల ప్రభుత్వం రెండు విషయాలను యోచన చేయవలసిన అవసరముంది- ఒకటి ధాన్యం ఎక్కువగా ఉత్పత్తిచేయడమో లేక రెండవది ధరలను కంట్రోలు చేయడమో, కంట్రోలు చేసి ఆ ధరలకు ధాన్యాన్ని సప్లయి చేయడమో చాల అవసరం. ఈ రెండు పనులు ప్రభుత్వము చేయడానికి

నిరాకరిస్తున్నది. .ఇది ఎందుకని యోచనచేస్తే మన కాంగ్రెసు ప్రభుత్వం భూస్వామ్య వైఖరితో కూడుకొని ఉన్నదని అర్థం చేసుకొనవలసిన అవసరం ఏర్పడుతోంది. ఒక ప్రక్క ధాన్యాన్ని అధికోత్పత్తి చేయడానికి భూసంస్కరణలను ఈ ప్రభుత్వం ఎప్పుడో తెచ్చివుండవలసినది. కాని వాటిని తీసుకొని రాలేదు. రెండవది బంజరుభూములను పూర్తిగా బీదసాదలకు వదిలేసి ధాన్యాన్ని పెచ్చుగా పండించడానికి అవకాశము యిచ్చి ఉండవలసినది. దానికి ఆటంకాలు పెట్టి పట్టాలు యిచ్చేదానికి వీలులేదని ఒక తీర్మానం చేసిపెట్టారు. అంతేకాకుండా పోరంబోకు భూములను బీదసాదలు తమ పొట్టకూటికై సాగుచేస్తుంటే విపరీతమైన పెనాల్టీలను ప్రభుత్వం విధిస్తున్నది. ఒక పదిసెంట్లు భూమిని సేద్యం చేస్తుంటే దానిపై 10 రూపాయలనుంచి 80 రూపాయలవరకు పెనాల్టీలు విధించబడుతున్నాయి. ధాన్యాలను ఎక్కువగా పండించడానికి ఆఫీసర్లకు ఏమీ పట్టింపు లేదు. ప్రభుత్వం కూడా ధాన్యాలను పండించి ధరలు తగ్గించడానికి పూనుకోవడం లేదు కాబట్టి వారి వైఖరిలో ఎలాంటి మార్పూ లేదు. ఆఫీసరు, ముఖ్యంగా జమాబంది ఆఫీసరు, తహసీల్దారుగాని, ఆర్. డి. ఓ గాని బ్యూరోక్రాటికులాగ ప్రవర్తిస్తున్నారు. ప్రజలయొక్క అవసరం ఏమిటి ఏ విధముగా తీర్చడానికి తోడ్పడాలి అనే వైఖరి ఏమాత్రం ప్రదర్శించడంలేదు. మదనపల్లి తాలూకాను ఎత్తుకుని చూస్తే అక్కడ ఒక గ్రామానికి వేయిరూపాయలపరకు పెనాల్టీలు విధించారు మదనపల్లి తాలూకాలో వందగ్రామాలున్నాయి. అంతే పోరంబోకులను సేద్యం చేసినందుకు మదనపల్లి తాలూకాలో ఎంత పెనాల్టీ వసూలు అయినదో యోచనచేయండని మనవి చేస్తున్నాను. మదనపల్లి తాలూకాలో జమాబంది ఆఫీసరైన సబ్‌కలెక్టరుగారిని అడిగితే ప్రభుత్వానికి ఆదాయం రాబట్టడానికి ఒక మార్గం కనిపిస్తున్నది, ఎక్కువ పెనాల్టీలు వేయవలసి వస్తోంది, తగ్గించడానికి వీలులేదని చెప్పారు. అంటే ఈ ప్రభుత్వ వైఖరి reflect చేస్తున్నారనే అర్థం చేసుకున్నాను. బీదసాదలు తమ పొట్టకూటికోసం కొద్దిపాటి భూమిని సేద్యంచేసి కొన్ని గింజలైనా సంపాదించుకుంటే వారిపైన పెనాల్టీలు వేయడం అక్రమమని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అంతేకాకుండా పెనాల్టీలు వేస్తున్న భూములు ఎటువంటి ఆచ్ఛాదనలేని భూములు. తోటిపోరంబోకు అనే దానిలో రెండు చెట్లుంటాయి నాలుగు ఎకరాల భూమి ఉంటుంది. దానిలో సేద్యం చేసుకుంటే ప్రభుత్వానికి నష్టమా మేటి రైతుకి నష్టమా ఏ భూస్వామికి నష్టమా, ఏమీ నష్టం

కనిపించడంలేదు. అటువంటి భూములపైన వివరీతమైన పెనాల్టీలు వేస్తున్నారు. వంక పొరంబోకు ఏరుకి చాలదూరంగా నాలుగైదు గొలుసుల దూరంగా సేద్యం చేసుకున్నప్పటికీ అటువంటి పోరంబోకు భూములపైన పెనాల్టీలు ఎక్కువగా విధించడంవల్ల బీదసాదలు ధాన్యం పండించి జీవించడానికి అవకాశం లేకుండా పోతున్నది. వారు పరుగెత్తుకుని మార్కెట్టుకివెళ్ళి కొనవలసిన అవసరం ఏర్పడుతూ ఉంది. గ్రామాలలో ప్రజలు, బీద రైతులు, వ్యవసాయకూలీలు ఇటువంటి జనం కూడా ధాన్యం కొనడానికి పోతూ ఉంటే ధాన్యం ధరలు పెరగడానికి అవకాశం కలుగుతుంది ధాన్యం అధికోత్పత్తి చేయవలసిన అవసరాన్ని ప్రభుత్వం ఏమాత్రం గుర్తించడంలేదు. కనీసం పోరంబోకు భూములపైన ఉన్న పెనాల్టీలను రద్దుచేసి ఆ విధముగా అధికోత్పత్తికి తోడ్పడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ధరలను కంట్రోలు చేయడానికి ప్రభుత్వం చేస్తున్న పనులు విఫలము అవుతున్నవని, honest effort ను పెట్టడములేదని అనుకొంటున్నాను. సామాన్య జనము ఉపయోగిస్తున్న బియ్యము, రాగులు. సజ్జలు, జొన్నలు, గుడ్డలు, fair price shops open చేసి, వాటిద్వారా సప్లయి చేస్తే మార్కెట్‌లోవున్న ధరలను కంట్రోలు చేయడానికి వీలుంటుంది ఆ విధముగా చేయడానికి ప్రభుత్వము పూనుకోవాలని. అవసర వస్తువులు అమ్మేదానికి చౌక డిపోలను ఏర్పాటు చేయాలి. కరువు ప్రాంతాలలో ఈ పని వెంటనే చేయాలి. మునిసిపాలిటీ మేజరు పంచాయితీలలో వారి జవాబును అనుసరించి 2 వేల మందికి ఒక చౌక డిపో ప్రకారం open చేయాలని కోరుతున్నాను.

(శ్రీ యమ్. రామగోపాలరెడ్డి:— అధ్యక్షా, ఇంతవరకు ఏవయితే ఉపన్యాసములు అయినవో వాటి ధోరణిచూస్తే మన దేశములో ఆహారధాన్యాలు చాలపుష్కలముగా వున్నవని పంపిణీలో లోపమే అని సభ్యులకు తట్టినదని తెలుస్తున్నది. కాని దేశములో కావలసిన ఆహారధాన్యాలు ఎంత? ఇప్పుడు వున్నది ఎంత ఆనే అంచనా వేసుకొంటే మాటికి 25 వంతులు పెరగవలసి వున్నది. 8 కోట్ల టన్నుల ధాన్యము ఉత్పత్తి అవుతోంది. 10 కోట్ల టన్నులు కావాలి అంటే 25 శాతము పెరగవలసి వుంది. పాలు 5, 6 ఔన్సులు ప్రతి మనిషికి దొరుకుతున్నవి. దాదాపు 15, 16 ఔన్సులు కావలసివుంది. కాయగూరలు 11/2 ఔన్సులు దొరుకుతూవుంటే 10 ఔన్సులు కావలసి వున్నది. కోడిగ్రుడ్లు

సంవత్సరానికి ప్రతిమనిషికి 6 కోడి గ్రుడ్లు వస్తున్నవి. అంటే నెలకు సగం కోడి గ్రుడ్డు దొరుకుతున్నదన్నమాట. ఇతర దేశాలతో పోల్చితే ఇంకా 864 కోడి గ్రుడ్లు ఉత్పత్తి ఎక్కువ కావలసిన అవసరము వుంది. ఇవన్నీ దేశములో ఉత్పత్తి అయినవని, ఏదో వర్తకులను నిందించినంతమాత్రాన దేశ సమస్యలన్నీ తీరిపోతాయనుకొంటే అది విచిత్రమైన ధోరణి అని చెప్పవలసి వుంటుంది. వర్తకులదగ్గర ఎంత capacity వుంది. ఇప్పుడు తరుగు 2 కోట్ల టన్నులవరకు వుందని మనవి చేశాను. ఒక్కొక్క టన్నుకు రు. 400/ ల చొప్పున లెక్కవేసితే 8 వందల కోట్ల రూపాయల ధాన్యాన్ని వర్తకులు దాచివారా అని అనిపిస్తోంది. అది కనుక దాచివేస్తున్నట్లు వుంటే అది ఎవరి కళ్ళ పడకుండా పోతున్నదా అని. 2 కోట్ల టన్నుల ధాన్యము కావలసినపుడు మొత్తము దేశములో అందరి వర్తకులను గాలించి చూస్తే లక్ష టన్నుల ధాన్యమో, 50 వేల టన్నుల ధాన్యమో దొరుకుతుంది. ఎవరయితే కాటకపరిస్థితులనుంచి లాభపడదలచుకొన్నారో వారిని నిందించాలి. వారందరిని దేశద్రోహులని చెప్పాలి. జాతీయం చేసినంతమాత్రాన మన కష్టాలు పోతాయనుకొంటే పొరపాటు. ఎక్కడ పుండువుందో అక్కడ మందు పెట్టాలని అంటాను ప్రభుత్వము ఇదివరకు ఎన్నో నూర్ల తప్పులు చేసినది. ఆహారసమస్య విషయములో ఇప్పుడు పెద్ద తప్పు చేయబోతున్నది. 2 వేల rice mills కట్టబోతున్నాము అని అన్నారు. ఎంత బ్రహ్మాండమైన idea ఎంత మంచి ఊహ తట్టినది. ఒకవైపు ఉక్కు ఫ్యాక్టరీలను, Chemical Fertilisers Plant ను పెట్టాలని అంటున్నాము. అవన్నీ మరచిపోయి 2 వేల rice mills కట్టబోతున్నామని అన్నారు. ఏ rice miller దగ్గర ధాన్యము వున్నది అని సూటిగా అడగదలచుకొన్నాను. ప్రభుత్వము దగ్గర పవరు వుండికూడా పభుత్వం ఎందుకు attachment చేయలేదని అడుగుతున్నాను. కాని ఎక్కువగా ధాన్యము లేదు. దానికి కారణాలు ఏమిటి? దానికి 2 కారణాలు. ప్రభుత్వ పన్నుల విధానము ఒకకారణము. అంతకన్న పెద్ద కారణము వైనావారు మనపైన దాడి చేశారు. వైనావారు దాడిచేసిన కారణముచే మన దేశములో ఉత్పత్తి పడిపోయినది. ఏ దేశము మనమీద అన్యాయముగా దాడిచేసినదో ఆ దేశమువల్ల ఇంత కొరత ఏర్పడినది. ఇంత సంక్షోభము ఏర్పడింది, ఇంత దరిద్రము ఏర్పడినది. మొట్టమొదటగా condemnation resolution pass చేస్తే బాగుంటుంది, ఇంతకు పూర్వము పాకిస్తాన్‌తో కొంత తగాదా వుంది. ప్రతిరోజు ఒక కోటి

రూపాయలు సైన్యముపైన ఖర్చుపెట్టేవారము. 360 కోట్లు Defence budget వుండేది. ఇప్పుడు 900 కోట్ల Defence budget అయినది. అంటే ప్రతిరోజు 3 కోట్ల రూపాయల చొప్పున చైనాను ఎదుర్కొనేదానికి వెచ్చిస్తున్నాము. మన ఉత్పత్తి కార్యక్రమాలు దెబ్బతిన్నవి. చైనాతో ఎవరికి సానుభూతి వుందో అటువంటి సానుభూతి మరచిపోయి వారు దేశద్రోహులు అని కఠినముగా మాట్లాడి వారికి వ్యతిరేకముగా resolution ని తీసుకొని వచ్చినారు. మా ఆహార సమస్యకొరతకు ఈ పని చేశారు అని అంటే చాల మెచ్చుకొనేవారము. వర్తక ప్రజంటేటివ్స్ ఒ కొ, ఇద్దరో లేరా ? వారిని పట్టుకొని పెద్ద ఉపన్యాసాలు ఈ సభావేదికమీద చేస్తూవుంటే వారు దుష్టులు, దుర్మార్గులు అయితే కావచ్చు కాని ఈ కొరతకు దరిద్రానికి వారు బాధ్యులు కారు అని ఘంటాపథముగా చెబుతున్నాను. ఇవాళ ఉస్మాన్‌గంజి పోదాము కొత్తూరు సీతయ్యగుప్తగారు ఎన్ని ఇళ్లలోపల, భూముల లోపల త్రవ్వి ధాన్యము దాచిపెట్టారో ! ధాన్యము ఎక్కడ - ఇవన్నీ పిల్లలమాటలే కాని ఇంకొకటి కాదు. వీరు ఈ విధముగా మాట్లాడుతూవుంటే ప్రభుత్వము ఈ మాటలు వినడానికి తల ఒగ్గినట్లు కన్పిస్తున్నది. అందుకోసము మా స్వతంత్రపార్టీవారు ఏమి అంటారు అంటే కాంగ్రెస్‌కు, కమ్యూనిస్టుకు వున్న భేదము ఎరుపు రంగుకు గులాబి రంగుకు వున్న భేదము తప్ప ఇంకేమీ లేదు అని అంటాము. ఆహార ధాన్యాలను జాతీయం చేయడానికి 2 వేల కోట్ల రూపాయలు కావాలి. ఇంతకు ముందు కంట్రోలు వచ్చింది. Rationing ని introduce చేశారు. అవన్నీ చవిచూశాము. ఇవాళ sugar కి Control వుంది. ఇప్పుడే చెప్పారు. ప్రభుత్వము Control అనగానే దాని ధరలు రెట్టింపు అయిపోతాయి. ఎప్పుడు జాతీయం చేస్తారా అని సంఘద్రోహులు, దేశద్రోహులు లాభపడవచ్చునని ఎదురుచూస్తున్నారు. అందువల్ల ఎక్కడయితే పుండు వుందో అక్కడే మందు పెట్టాలని మనవి చేశాను, అధికాహారోత్పత్తికి వున్న అడ్డంకులు ఏమిటి అని విచారణ చేయాలికాని ఉన్నదానిలోనే సవరణ చేసి ఘనత సాధిస్తాము, అందరివి సంతృప్తి పరుస్తాము అంటే అది విచారించదగిన విషయము కాదు. నెత్తిమీద వెంట్రుకలు లేవు. మంచి కొప్పు తీస్తాము అంటే లాభములేదు. బోడి నెత్తి బోడినెత్తే. ఉన్న వెంట్రుకలతో మేము ఏదో మంచి సౌందర్యముగా చేసి చూపుతాము. Exhibitions కి పోయి prizes సంపాదించుకొంటాము అని అంటే ఊహించరాని విషయము. అందువల్ల ఆహారసమస్య

తీరాలి అంటే దానికి వున్న అడ్డంకులను తీసి పారవేయాలి. మొదటి అడ్డంకి ఇప్పుడు రైతులదగ్గర వైకము లేకుండా పోయినది. కావాలంటే బుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాను. రైతుల దగ్గర వైకము లేకపోవడానికి కారణము గవర్నమెంటు పన్నుల విధానమే. ఈ వాడు రైతులు అదనముగా 5 కోట్ల రూపాయలు చెల్లించడమేకాకుండా indirect taxes మూలముగా చాల మొత్తాలను చెల్లిస్తున్నారు. శిబిచక్రవర్తి కండలు తీసివేసినట్లు ఏదో రూపేణా రైతుల దగ్గరనుంచి వైకము తీసివేస్తున్నారు. అధిక ఉత్పత్తి చేయడానికి వారి శక్తి సామర్థ్యాలు నశించి పోయినవి చెప్పుబడి లేదు. అప్పులు ఇస్తున్నాము అన్నారు. ఆంధ్రదేశపు ఫిగర్సు నా దగ్గర లేవు. మొత్తము భారతదేశములో కోఆపరేటివ్ బ్యాంక్సుద్వారా రైతులకు 255 కోట్ల రూపాయలు అప్పులు ఇస్తున్నారు. రైతులకు 1800 కోట్ల రూపాయలు కావాలి. చిన్న పారిశ్రామిక వేత్త ఇంత ఉత్పత్తి అవుతుంది అంటే దానికి 75% 80% banks అప్పులు ఇస్తున్నవి. పారిశ్రామిక వేత్త దగ్గర ఒక కోటి రూపాయల సరుకు వుంటే 70 లక్షలు అప్పు ఇస్తున్నారు. కాని రైతులు 50 వేల రూపాయల పంట పండిస్తే వారికి అప్పు యిచ్చే సౌకర్యము వున్నదా? లేకపోతే వట్టిమాటలు ఇవి అని మనవి చేస్తున్నాను. భూమి అందరికి పంచిపెడితే చాల ఉత్పత్తి అవుతుందని అంటున్నారు. భూమి ఎక్కువ అయినంతమాత్రాన పంట ఎక్కువ పండదు, 1000 సంవత్సరాలనుంచి ఏదయితే చెడిపోయిన భూమి అనుకొన్నామో దానిని తీసుకొనివచ్చి ఎద్దుగాని, వైకము గాని, ఏమి లేని మనిషికి ఇచ్చాము అని తృప్తి అయితే పొందవచ్చు. భూమి ఇచ్చాము అని ఘనత సాధించవచ్చు. వేదవారికి భూమిని సాధించాము అని ఇంకా కొన్ని రాజకీయపదాలు చెప్పవచ్చు. ఆ భూమి ఏ రైతుల దగ్గర వుంటుందో వారి దగ్గర దరిద్రము వుంటుంది. ఆ దరిద్రము శుక్లపక్ష చంద్రునివలె క్రమాభివృద్ధి చెందుతుందని మనవి చేస్తున్నాను. అందుకోసం మొట్టమొదట ఇన్‌సెన్సివ్ కల్టివేషన్ కావాలి. అది కావాలంటే దానికి సమర్థులయిన వారు కావాలి. ఎరువులు భూమికి కాగా అంచాలి. మనిషికి భోజనం లేకపోతే ఎట్లా తీసిస్తాడో భూమికి తగిన ఎరువు లేకపోతే ఇదేవిధంగా వాళవం అవుతుంది. ఇప్పుడు ఎక్కడ చూసినా భూమి ఎడారి మాదిరిగా కన్పిస్తుంది, సారవంతమైన భూములు హరించుకు పోయాయి. మంచి భూమి లేకుండా పోతున్నది. మనం భూమినుండి ఎంత తీసుకుంటున్నామో అంత భూమికి పెట్టాలి. బ్యాంకు మండి.

ఆప్పు తెచ్చుకొంటే తెచ్చుకొన్నదానికంటె ఎక్కువ కట్టాలి. లేకపోతే బ్యాంకు దివాళా తీస్తుంది. అలాగే భూమినుండి పంట పండించినప్పుడు ఎంతో నైట్రోజిన్, ఎంతో కాల్షియం, ఎంతో ఫాస్ఫేటు పోతున్నది. ఆవి ఎంతెంత పోతున్నవో లెక్కలు తీయించి, తిరిగి భూమికి కావలసినంత సప్లయి చేయించాలి. సాయిల్ కన్సర్వేషన్. సాయిల్ టెస్ట్స్ చేయించి దానికి కావలసిన ఎరువు వేస్తే దేశంలో పంట పండుతుంది తప్ప కేవలం ఉపన్యాసాల ద్వారా పంట పండదని మనవి చేస్తున్నాను. ఇంక, రెండవ కారణం పంట పండక పోవటానికి చెట్లను నిర్దాక్షిణ్యంగా కొట్టేయటం. వనమహోత్సవాలు జరుగుతాయి. వాటికి సంబంధించి నేను ప్రశ్న అడిగాను కాని ఇంకా సమాధానం రాలేదు. రూపాయికి అణావంటు చెట్లు మాత్రమే బ్రతికాయి. కృష్ణుడు చిన్నతనంలో ఆడుకొన్నప్పుడు బృందావనంలో వున్నన్ని చెట్లు ఇప్పుడు దేశం అంతలో వున్నాయి. ఇదంతా శుద్ధ మోసం. మనం ఎన్ని చెట్లు పెట్టినా తెల్లారేసరికి నాశనం అవుతున్నాయి. చెట్లు నాటేటప్పుడు విందులు జరుగుతాయి, ఉపన్యాసాలు జరుగుతాయి, ఎమ్ ఎల్. ఏ. లు, బి. డి. వో. లు వచ్చి కుర్చీలలో కూర్చుంటారు, అంతా చప్పట్లు కొడతారు. ఎవరిత్రోవన వారు పోతారు. తరువాత వాటిని చూసే వారు వుండరు. వర్షాలు ఎక్కువగా పడకపోవటానికి అది కూడా ఒక కారణం. ఈ సంవత్సరం ఎండలు ఎక్కువగా వుండటానికి కూడా అదే కారణం ముందు ముందు ఇంకా ఎక్కువ అవుతాయి. సూర్యుడు దగ్గరకు వస్తున్నాడని కొందరు అంటున్నారు. ఆ విధంగా కాకుండా వుండాలంటే ప్రతి నియోజకవర్గంలో, ప్రతి బ్లాకులో ఎన్ని చెట్లు పోతారు, ఎంత భూమి సారవంతమయినది, ఎంత తేమ ఎక్కువయినది, ఎంత వేచర్ కంపోస్ట్ కలిసింది అనే లెక్కలు తీయించి, వాటి మీద తగిన శ్రద్ధ చూపితే దేశానికి సేవ చేసినవారవుతారని మనవి చేస్తున్నాను. ఇక, పశువులు ఎక్కువయ్యాయి. భూమి మీద త్రొక్కిడి ఎక్కువ అయింది. గడ్డి మొలవటంలేదు. పశువులు సర్కస్‌లో దొక్క ఎండిన సింహం మాదిరిగా కన్పిస్తున్నాయి. దున్నటానికి ప్రతి వేయి ఎకరాల భూమికి 34 పశువులు మాత్రమే వున్నాయి. 34 పశువులతో వేయి ఎకరాల భూమిని దున్నటం అసంభవమని ప్రతిభారు అంటారు బలంగల ఎద్దులు వేయి ఎకరాలు దున్నటానికి కనీసం 50 అయినా వుండాలనే పద్ధతి ప్రవేశపెట్టాలి. మంచి ఎద్దులు

చూడాలంటే ఒంగోలు వెళ్ళి చూడాలి. ఒంగోలులో కూడ అక్కడ పశుగ్రాసం తక్కువ కావటం వల్ల, అక్కడ పొగాకు మొదలైన పంటలు ఎక్కువ కావడం వల్ల అక్కడ పశువులు కూడ తీసుకొనిపోయే ప్రమాదం ఏర్పడుతున్నది. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని, ప్రతివారు నిర్మాణాత్మకంగా పని చేస్తే దేశం సౌభాగ్యవంతం అవుతుంది, అందరకూ తిండి, బట్ట, ఇల్లు మొదలైన వసతులు కలుగుతాయని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.— లక్ష్మణదాస్ గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ కె. గోవిందరాజు :— అధ్యక్షా, నేను ఈ డిబేటుపై క్లోజర్ మోషన్ ప్రవేశపెడుతున్నాను ఇది అనేకమంది ప్రజలను కలవరపరచే సమస్య కాబట్టి దీనిపై మంత్రిగారికి వున్న అభిప్రాయం ఏమిటో తెలుసుకోవటానికి వారి సమాధానంలో, అసలు లేటెస్ట్ పొజిషన్ తెలుసుకొనటానికి వీలుంటుంది. వారు కేంద్రమంత్రితో మాట్లాడిన తరువాత, సివిల్ సప్లయి డైరెక్టర్‌తో మద్రాసులో కలసి మాట్లాడిన తరువాత ఏ స్టాండ్ తీసుకోబోతున్నారో, దీనిపై ప్రభుత్వ పాలసీ ఏమిటో తెలుసుకోవటం అవసరం కనుక ఇప్పుడు మిగిలిన పావుగంట మంత్రిగారు మాట్లాడితే బాగుంటుంది కనుక నేను ఈ డిబేట్‌ను ఇక్కడితో ముగించాలని ఒక క్లోజర్ మోషన్ మూవ్ చేస్తున్నాను. దీనిని అందరూ అంగీకరించాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— హౌస్ అంగీకరించాలి నేను ఎట్లా ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— మంత్రిగారు మాట్లాడితే అందరూ మాట్లాడినట్లే అవుతుంది. మంత్రిగారు మాట్లాడటం చాలా అవసరం కనుక ఈ మోషన్ వచ్చింది. లక్ష్మణదాస్ గారు మాట్లాడితే వినటానికి మాకు అభ్యంతరం లేదు. వారికి ఇంకోసారి అవకాశం ఇచ్చి, ఇప్పుడు మంత్రిగారు మాట్లాడితే బాగుంటుంది. మనం ఈ విషయాన్ని అనేక సందర్భాల్లో చర్చించాము. సుబ్రహ్మణ్యంగారు వచ్చిన తరువాత, మద్రాసులో కాన్ఫరెన్స్ అయిన తరువాత ప్రభుత్వ నిర్ణయం ఏమిటో తెలుసుకోవాలని ప్రజలు ఆందోళన పడుతున్నారు. ఇది ఇప్పుడు పూర్తి చేయకపోతే తిరిగి నవంబరు సెషన్ వరకూ దీనికి అవకాశం

వుండదు. అందువల్ల మంత్రిగారి సమాధానం వినటానికి గాను లక్ష్మణదాస్ గారిని ఈ మోషన్ ను అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :— అధ్యక్షా, ఆహార సమస్య కేవలం తీర్మానాలు పాస్ చేసినంతమాత్రాన పరిష్కారం కాదు. దీని గురించి వీలుంటే తుణ్ణంగా రెండు మూడు రోజులు చర్చించి, సభ్యులయొక్క ఉద్దేశాలు తెలుసుకోవాలి. కేవలం ఫెయిర్ ప్రైస్ షాప్స్ పెట్టినందువల్ల పరిష్కారం కాదు. ఇంకా ఏ ఏ ఆటంకాలు ఉన్నాయో తుణ్ణంగా చర్చించటానికి అవకాశం ఉండాలి. కనుక వీలుంటే ఒకటి రెండు రోజులు స్పీకరుగారు ఇవ్వాలి కాని దీనిని ఇప్పుడు క్లోజ్ చేయటం మంచిది కాదు కనుక చర్చను పొడిగించాలని కోరుతున్నాను.

శ్రీ వీల్లలమర్రి వెంకటేశ్వర్లు :— లక్ష్మణదాస్‌గారు చెప్పింది పూర్తిగా యథార్థమే. వారు చెప్పిన దానితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. అందరి అభిప్రాయాలు తెలుసుకోటానికి మూడు రోజులు చర్చకు అవకాశం ఇచ్చినా రోజుకు ఏ వేలు నష్టం రాదనే అభిప్రాయంలో వున్నాము. కాని బ్రహ్మానందరెడ్డిగారు ఆ అభిప్రాయంలో లేరు. వారు ఇవాళ ఒక్కరోజే కేటాయించారు. నాన్ అఫిషియల్ డేస్ రెండు వుండాలని రూల్స్‌లో షుల్ అని వ్రాసుకొన్నాము. కాని ఆ రూల్ ను పాటించకుండా ఒకేరోజు చేశారు. మనం చేయగల్గింది, లక్ష్మణదాస్‌గారు చేయగల్గింది లేదు. మంత్రిగారు సమాధానం ఇప్పుడు వినకపోతే తిరిగి నవంబరు సెషన్ వరకూ మరల అవకాశం రాదు. అందువల్ల లక్ష్మణదాస్‌గారు ఈసారికి తమ ఉపన్యాసం విన్పించకుండా వుండటానికి (నవ్వు) అంగీకరించి మంత్రిగారికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ ఎల్. లక్ష్మణదాస్ :— కనీసం కాంగ్రెసు సభ్యులయొక్క అభిప్రాయం తెలుసుకోకుండా క్లోజర్ మోషన్ మూవ్ చేయటం న్యాయం కాదు. ఇంకా మాట్లాడదలచుకొన్నవారు వుంటారు. నలుగురి అభిప్రాయాలు తెలుసుకొన్న తరువాత మంత్రిగారు జవాబు ఇస్తే బాగుంటుంది. అంతగా అయితే ఒక రోజు పొడిగించుకొంటే బాగుంటుంది కనుక ఇప్పుడు ఈ చర్చను కొనసాగించాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఈ సెషన్‌లోనే ఒక రోజు విర్ణయిస్తే సరిపోతుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీ చూడాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మంత్రిగారు ఒప్పుకొంటే మనము,మంత్రి గారు బిజినెస్ ఎడ్వయిజరి కమిటిని రిక్వెస్టు చేద్దాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— హౌస్ డైరెక్టిడ్ ఇస్తే బిజినెస్ ఎడ్వయిజరి కమిటీ ఒప్పుకొంటుంది.

శ్రీ వి. సత్యనారాయణ :— ఇంకో రోజు వీలు కాకపోతే ఇవాళ సాయంత్రం నాలుగున్నరకు రీజినల్ కమిటి వుంది. కనుక మనం ఏడున్నరకు కూర్చుని నైట్ సెషన్ పెట్టుకొని చర్చిస్తే అందరు సభ్యులు మాట్లాడటానికి అవకాశం వస్తుంది. కనుక నైట్ సెషన్ పెట్టుకొందాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— ముఖ్యమంత్రిగారు ఇప్పుడు వచ్చారు కనుక వారు కూడ ఆలోచించాలి. ఈ సెషన్ అయ్యేలోపు ఇంకో రోజు ఎక్స్‌టెండ్ చేస్తామంటే ఇవాళ చర్చ జరిపి వాయిదా వేయవచ్చు. ఒక రోజు ఎక్స్‌టెండ్ చేస్తే మంత్రిగారి ఉపన్యాసం వినటానికి అవకాశం వుంటుంది. రూల్స్ చూసుకొన్నా For every 10 days there shall be not less than two days అని వుంది. దానిని దృష్టిలో పెట్టుకొన్నా యింకోరోజు పెట్టుకోడానికి అవకాశం వుంది కనుక ఒకరోజు పొడిగించవలసినది కోరుతున్నాము.

Sri A. Balarami Reddi:— If the Business Advisory Committee decides, I have no objection, Sir, to sit another day and reply to the debate.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— చేస్తే బాగుంటుంది. ఇప్పుడైనా సరే దానిని మనం ఈ సెషన్ బ్రేక్ అయ్యేలోపు ఒకరోజు ఎక్స్‌టెండ్ చేస్తామంటే తప్పకుండా వాయిదా వేయవచ్చు. మినిస్టర్ గారి ఉపన్యాసం తరువాత వివరణానికి అవకాశం ఉంటుంది. లేకపోతే మాత్రం సభ్యులయొక్క అభిప్రాయం తెలుసుకోవడానికి మంత్రివర్గంవారికి అవకాశం లేకుండా పోతుంది. తప్పకుండా ఈ చర్చ మనం కొనసాగించవలసిన అవసరం ఉంది. ఇంకొకటి కూడ ఉంది. అది కూడ దృష్టిలోకి తీసుకుని కూడా మనం ఇంకోరోజు పెట్టుకొనే అవకాశం ఉన్నది కనుక ఇంకో రోజుకు దీనిని పొడిగించమని విజ్ఞప్తి చేస్తున్నాను.

re : the steps to be taken to ensure the snpply of articles of daily usage such as rice, jawar, sugar etc. to the Public at fair prices by taking over the trade in these Commodities

Sri A. Balarama Reddi:— If the Bussiness Advisory Committee decides, I have no objection, Sir, to sit another day and reply to the debate.

శ్రీపిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— లీడర్ ఆఫ్ ది హౌస్, చీఫ్ మినిష్టర్ గారు ఫలానారోజు అనిచెబితే సరిపోతుందండి. రాత్రిపూట అయినా సరే, ఏ రాత్రివేళ అయినా సరే

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— ఇప్పుడు మన బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీ నిర్ణయం చేసిన ప్రకారం 14 వ తేదీ 1—30 వరకు మనం ఫిక్సు చేసుకున్నాము. మరి తమరు అంగీకరిస్తే 14 వ తేదీన మనం 3 గంటలకు కూర్చోవచ్చు 6-30 వరకు కూర్చోవచ్చు; ఆక్షేపణ లేదు.

Mr. Deputy Speaker:— Now the closure is not pressed.

Sri pillalamarri Venkateswarlu:— We are not pressing it, Sir.

శ్రీ ఎల్. లక్ష్మణదాను:— అధ్యక్షా, ఇప్పుడు ఈ ఆహార సమస్య విషయంలో ముఖ్యంగా దేశంలో అన్ని రాష్ట్రాలు కూడ, కేంద్రం కూడ చాల శీఘ్రంగా చర్చలు చేస్తున్నది. అయితే ఈ సందర్భంలో ఒకటి మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో పట్టుదలతో దేశంలో ఆహారం చాల తక్కువగా ఉన్నదని ఈ పరిస్థితులలో కూడ ప్రజలకు వీలైనంతవరకు అందుబాటు చేయడానికి సర్వ ప్రయత్నాలు చేస్తున్నది. ఆ విషయంలో మాత్రం ఎవరూ కూడ అభ్యంతరం చెప్పలేరని ఈ నాడు ఈ 17 సంవత్సరాలలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆహారసమస్య విషయంలో మనకు తెలుసు, మొత్త దేశంలో పండిన పంట ఎంతో మనకు ఇక్కడ కావలసినది ఎంతో; ఇతర దేశాలమంచి మనం చాలవరకు తెప్పించుకుంటున్నాము. అయినప్పటికి మనం ముఖ్యంగా ఈ సమస్యను పరిష్కారం చేసుకోనడానికి, అసలు ప్లానింగ్ కమిషన్ తన దృక్పథమే మార్చుకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్న దేమో అని నేను అనుకుంటున్నాను ఈవాళ వ్యవసాయదారులయొక్క పరిస్థితులు మనం కొంచం గమనించుకుంటే వాళ్ళయొక్క నీటి వాగుల విషయంలోకాని ఇతర విషయాలలోకాని మనం హెచ్చు ప్రాము

ఖ్యత ఇవ్వకపోతున్నామేమో అనేది కూడ మనం ఆలోచించుకోవాలి. వ్యవసాయదారులకు కావలసిన ప్రతి సౌకర్యం గురించి ఈవాళ మనం ఏమి ఇస్తున్నాము అని లెక్కవేసుకుంటే చాలా తక్కువే ఇస్తున్నామని. ఎక్కడ ఒక 5%, 10% వాళ్ళకు కావలసింది ఇస్తున్నప్పుడు మరి బాగా పండించండి, మీ పంటలు అభివృద్ధి చేసుకోండి అంటే నిజంగా ప్రతి రైతు కూడ తన పంట బాగా పండించుకోవాలనే కుతూహలంతోనే ఉంటాడు. అలాంటి పరిస్థితిలలో ఆహార సమస్యను పరిష్కారం చేసుకోవడానికి ఒక ప్రత్యేక మైన ప్రణాళికను మనం తయారు చేసుకోవాలి. మరి ఈ ప్లానింగ్ కమిషన్‌లో పెద్దవారు ఉన్నారు. వారు చాల తెలిసినవారు. వారిని నేను ఏమీ అనలేనుకాని వ్యవసాయం విషయంలో గల ప్రాక్టికల్ డిఫికల్టీస్ వాళ్ళకు బాగా తెలియవేమో అని అప్పుడప్పుడు అనిపిస్తుంది ఈనాడు మనం ఆహారధాన్యాలు ఎన్నో ఇతరదేశాలనుంచి తెప్పించుకోవలసి వస్తున్నది, తెప్పించుకోక తప్పదు. మన దేశంలో తిండి లేకపోతే ఏదో ఒక విధంగా తెప్పించుకోవలసి ఉంటుంది. ఇన్ని కష్టాలు దేశం ఎదుర్కొంటూ ఉండి ఈ విధంగా మనం ఆహార ధాన్యాలపట్ల ఎంతో శ్రద్ధ తీసుకుంటున్న ఈ సమయంలో అన్ని పార్టీలవారు కూడ దీనిని సంపూర్ణంగా సహకరించినవాడు మనకు ఈవాళ ఉన్నటువంటి ఆహారసమస్య కూడ చాల సులువుగా పరిష్కారం అవుతుందని నేను భావిస్తున్నాను. ముఖ్యంగా ఈనాడు బ్లాక్ మార్కెట్ జరుగుతున్నది. మరి ముంద్రాస్ ఉన్నారు దేశంలో అవి మనం ఒప్పుకుంటున్నప్పుడు నేను ఒకటే అడుగుతున్నాను. శాసన సభ్యులము మనం అందరం మన యొక్క బాధ్యతలనుకూడ నిర్వర్తించుకోలేకపోయినామేమో వాళ్ళను పట్టుకోడానికి, మనం ప్రయత్నం చేయలేకపోతున్నామేమో అనే బాధ నాకు కూడ ఉంది. నిజంగా ప్రతి శాసన సభ్యుడు తన నియోజక వర్గంలో ముంద్రాస్‌నుగాని ఈ బ్లాక్ మార్కెటీర్స్‌నుగాని మనం ప్రయత్నం చేస్తే తప్ప, ఈనాడు చేస్తున్న కృషి – ప్రభుత్వమేమో వారిని చూస్తుందవికాదు – ఆంధ్ర ప్రభుత్వం అయితే నేమి ఢిల్లీ ప్రభుత్వం అయితేనేమి గట్టి హెచ్చరికలు చేస్తూనే ఉంది, ఎన్నో వార్నింగ్స్ ఇస్తున్నది. అయినా మనం కూడ వారికి తోడ్పడినప్పుడు కొంత వరకు ఈవాళ అక్కడక్కడ నిల్వాలు లేవని కాదు – ఏవాడైతే కంట్రోల్స్ అనే పద్ధతి మనం పెట్టుకుంటామో ప్రమాదమైన పరిస్థితి ఏర్పడుతుంది. 1950 ప్రాంతంలో మనం చూచాము. కంట్రోల్సుయొక్క పరిస్థితులలో కేవలం

ఈవాళ వర్తకులు, నిజంగా ఒక్కొక్కప్పుడు బాధ అనిపిస్తుంది. దేశంలో తన ప్రక్క ఉన్న పౌరుడికి ఆహార విషయంలో లాభాలుపొంది తాము మేడలు కట్టేస్తూ ఉంటే వాళ్ళు చచ్చిపోవాలని చేస్తున్నారా అనేది, అటువంటివారిమీద మనం ఎటువంటి కఠిన చర్యలు తీసుకోవడానికిగాని వెనుకాడకూడదని ఒక సంపూర్ణమైన దృక్పథంతో మనం ముందుకు పోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయేమో, ప్రభుత్వం ఈ విషయంలో ఏమీ నిర్లక్ష్యం చేయకుండా ముందుకు పోతుందని నాకు సంపూర్ణ విశ్వాసం ఉంది. అయినప్పటికి కూడ మనం ముఖ్యంగా ఆహార సమస్య పరిష్కార మార్గాలు - ఇవాళ ఉన్న ఆహారం సప్లయి ఎలాగు చేయడం అనేదేకాదు, ఈ అధిక ఆహారోత్పత్తికి కావలసినటువంటి సాధనాలు ఏమిటో — ఈవాళ మనం నాగార్జునసాగర్, నిజంగా దానికి కావలసినటువంటి డబ్బు కేటాయించేటట్లయితే మనం అనుకొన్నదానికంటె 2, 3 ఏండ్లు ముందుగా ఆ ప్రాజెక్టుపని పూర్తిచేసి అక్కడ వ్యవసాయాభివృద్ధి చేసి ఉంటే మరి దేశానికి కావలసిన ఆహారధాన్యాలు, ఒక ఆంధ్రదేశానికే కాదు, యావద్భారత దేశానికి కూడ సప్లయి అవుతాయి. అయితే అలాంటి పెద్దపెద్ద ప్రాజెక్టులు మరి స్టేట్ ప్రభుత్వాల చేతిలోకి ఎందుకు ఇవ్వడం. ఢిల్లీప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నట్లయితే దానివల్ల వెంటనే రిజల్ట్సు వస్తాయి కదా; 4, 5 ఏండ్లలో కావలసిన ఆహార ధాన్యాలు పండుతాయి కదా: వాటిని గురించి ఢిల్లీప్రభుత్వం కూడ ఆలోచన చేయాలి. ఎన్నో ప్రాజెక్టులున్నాయి దేశంలో. ఈ ప్రాజెక్టుల విషయంలో అవి కేవలం ఆంధ్రదేశానికి సంబంధించిన ప్రాజెక్టులు అని వాళ్లు భావించినా మనం భావించినా అది చాల పొరబాటు. దేశం మొత్తంపైన ఎక్కడ ఆహారధాన్యాలు ఎక్కువ అవకాశాలున్నాయో అక్కడ పంజాబులోకాని, ఇటు ఆంధ్రదేశంలోకాని, ఇంకా ఒరిస్సాలోకావి ఇటువంటి రాష్ట్రాలు చాల ఉన్నాయి. ఇక్కడ మనకు ఇన్‌డస్ట్రీస్ అభివృద్ధి జరగకపోయినా వ్యవసాయాభివృద్ధి చేసుకోవడానికి మనకు అవకాశాలు ఎన్నో ఉన్నాయి. వాటి ప్రకారంగా మనకు 2 వేల కోట్లు 6 వేల కోట్లు 20 వేల కోట్లు ఇచ్చి రేపు 4 వ ప్రణాళిక మనం తయారు చేస్తున్నామో, నేను ముఖ్యంగా మనవి చేస్తున్నాను 20 వేల కోట్ల రూపాయలతో 16 వేల కోట్ల రూపాయలైనా వ్యవసాయం గురించి గ్రామ అభివృద్ధి గురించి మనం ఖర్చుపెట్టిననాడే మనం ఈ ఆహారసమస్యను పరిష్కారం చేసుకోడానికి అవకాశం కలుగుతుందికాని కేవలం మరి ఈవాళ ఇస్తున్న

ఫిగర్సు ఈనాడు ధాన్యాలు ఎంత ఉన్నాయి, ఎంతమంది మనుష్యులున్నారు, వారికి ఇంత ధాన్యం సరిపోతుంది అవి ఫిగర్సుతో వేసినందువల్ల ప్రయోజనంలేదు. అందుచేతనే నేను ప్రభుత్వమే ఈ ఆహార సమస్యను, వారు ఈ వ్యాపారం చేయాలికాని — అవసరం వచ్చినప్పుడు ప్రభుత్వం కూడ వెనుకాడదని, తప్పకుండా ముందుకు వస్తుందని నేను ఆశిస్తున్నాను. డిసెంబరు మాసములో; జొన్నవరీ మాసములో రైతు అమ్ముతున్న ధాన్యాన్ని మన ప్రభుత్వం తీసుకొన పూనుకున్నట్లు యితే ఈ వాళ యీ బ్లాక్ మార్కెట్ చేస్తున్న వారికి ఈ అవకాశం లేకుండా ఉండేది. ఈ ధాన్యం మనం నిర్ణయం చేసుకోవాలి. పెద్ద ధాన్యాలు పండ చేసుకున్న రైతుకు ఈ వాళ ఎంత ధర పెరిగింది, రైతు ఏమన్నా బాగుపడ్డాడా అని మనం లెక్కవేసుకుంటే రైతు ఏమాత్రము బాగుపడలేదని మాత్రం నేను మనవిచేస్తున్నాను. రైతు రు. 20, రు. 22, రు. 25 ల కంటె పెద్ద బస్తా ధాన్యం అమ్మలేదు. ఈ వాళ రు. 85 రు అమ్ముతున్నది అంటే ఎవరికి పోతున్నది ఈ డబ్బు. మరి దీనిని మనం కంట్రోల్ చేయలేకపోతున్నాము.

Mr. Deputy Speaker :— The House is adjourned to meet tomorrow at 8-30 a. m.

1-30 p.m. The House then adjourned till Half past Eight of the clock on Saturday, the11 th July 1964.